GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం

## విశాఖపట్నం

# గీతం సైన్స్ కోర్సులకు అనూహ్య స్పందన

## పెద్ద ఎత్తున తరలి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు

గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు నిర్వహిస్తున్న వివిధ సైన్స్ కోర్సులలో ప్రవేశానికి గాను సోమవారం తేది: 05-06-2017 న జరిగిన గీతం సైన్స్ ప్రవేశ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఇంటర్ పూర్తి చేసిన వారికి ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సుతో పాటు నిర్వహిస్తున్న ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, మూడేళ్ల కాల వ్యవధి గల బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆప్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), పలు బిఎస్సీ కోర్సులలో ప్రవేశానికి ఈ పరీక్షను నిర్వహించారు. సోమవారం జరిగిన ప్రవేశ పరీక్షకు దాదాపు వెయ్యి మంది విద్యార్థులు విశాఖ పరీక్షా కేంద్రానికి హాజరయ్యారని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు.

ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సులో ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రముఖ ఔషధ తయారీ పరిశ్రమ లారెస్ ల్యాబ్స్ వార్షిక ఫీజును చెల్లించడంతో పాటు, సంవత్సరానికి 50 వేల రూపాయల స్కాలర్‌షిప్‌ను అందజేయనుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇతర కోర్సులు అభ్యసించే వారికి సహితం స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కాగా బిఎస్సీ తత్సమాన డిగ్రీ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఎమ్మెస్సీ కోర్సులను ప్రస్తుతం అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని ప్రకటించారు. మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ (ఎమ్‌సిఎ) కోర్సులో కూడా ప్రవేశాలు జరుగుతున్నాయని ఆసక్తిగల విద్యార్థులు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌ను సంప్రదించాలని సూచించారు.

**తేది: 05-06-2017,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి